యువత ప్రతిభ చాటాలి

ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా 2047 పోటీలలో యువత ప్రతిభ చాటాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో ఈనెల 16 న జరిగే యువ ఉత్సవ్ - 2024 పోస్టర్లను ఆదివారం ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా -2047 పోటీలలో ఉమ్మడి కడప జిల్లా యువత అన్ని విభాగలలో -2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 11, నవంబరు 2024 | 8 పేజీలు

విజయకాంక్షతో లక్ష్యం వైపు

అడుగులేయాలి !

యువతకు పిలుపునిచ్చిన జేసీ అదితి సింగ్

రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నన్ పునీత్‌తో కలిసి.. అగ్నివీర్ అర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి హాజరయిన అభ్యర్థులు.. విజయ కాంక్షతో.. ఆత్మ విశ్వాసంతో.. లక్ష్య సాధన దిశగా అడుగు లేయాలని.. జేసీ అదితి సింగ్ పిలుపునిచ్చారు. కడప జిల్లా కేంద్రంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో.. ఆదివారం వేకువజామున ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ ఎంపికలు.. రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నన్ పునీత్ అధ్యక్షతన ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి జేసీ అదితి సింగ్ ముఖ్య అతిథిగా హాజరై.. మొదటి దశ పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీకి హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి జేసీ మాట్లాడుతూ.. అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ ఆర్మీలో జాయిన్ అయ్యేందుకు జరిగే ఎంపికకు ఇప్పటికే వ్రాత పరీక్ష పూర్తయి అందులో ఉత్తీర్ణత సాధించి.. ఫిజికల్ టెస్టులకు హాజరై కడపకు వచ్చిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలుపుకుంటున్నాం అన్నారు. ర్యాలీలో పాల్గొనే వారు విజయ కాంక్షతో కృతనిశ్చయంతో.. ముందడుగు వేయాలన్నారు. ఆర్మీ అధికారుల పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా నిర్వహించే ఈ ఎంపికలో.. అభ్యర్థులు విజయం సాధించి.. దేశానికి భద్రతనిచ్చే గొప్ప యువశక్తిగా, భారత సైన్యంలో మీరు ఒక్కరుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఇర్విన్, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ రాకేష్ చంద్ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్యారంపల్లి గురుకుల పాఠశాల

విద్యార్థి ఆత్మహత్య

మా బిడ్డ మృతికి ఉపాధ్యాయులే కారణం : తల్లిదండ్రుల ఆరోపణ

- నిందితులను కఠినంగా శిక్షిస్తాం: ఆర్డీఓ
- సమగ్ర విచారణ జరిపించాలి : ఏఐఎస్‌ఎఫ్
- విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి : ప్రజాసంఘాలు

విశాలాంధ్ర -పీలేరు : పీలేరు నియోజకవర్గం లోని కె.వి పల్లి మండలం గ్యారంపల్లి గురుకుల బాలుర ఉన్నత పాఠశా లలో ఐదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థి రెడ్డి మోక్షిత్ ఆత్మహత్య కు చేసుకున్న సంఘటన ఆదివారం తెల్లవారి జామున చోటు చేసుకుంది... .వివరాలు ఇలా ఉన్నాయి తిరుపతి జిల్లా చిన్నగొట్టి గళ్ళు మండలానికి చెందిన కుమార్,వాణి దంపతులకు చెందిన రెడ్డి మోక్షిత్ ఐదవ తరగతి గ్యారంపల్లి గురుకుల బాలుర ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఆదివారం తెల్లవారి 8:30 గంటలకు మృతి చెందిన విద్యార్థి రెడ్డి మోక్షిత్ తల్లితండ్రులకు -4లో

'చీకటి'లో జీవనం..!

విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న సిబ్బంది.

- ముగ్గురు సంతానం, పశువులతో రాత్రిళ్ళు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న వైనం
- విషపురుగుల మధ్య చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్న కుటుంబం

విశాలాంధ్ర-గాలివీడు: విద్యుత్ సౌకర్యం లేక చీకట్లో వెలుతురు కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ఓ కుటుంబం దీనగాథ ఇది.అధికారుల నిర్లక్ష్యధోరణితో విద్యుత్ వెలుగులకు నోచుకోక ఆ ఇంట చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా కరెంట్ లేక వెన్నెల వెతురు కోసం వేచి చూస్తున్న దుస్థితి. ఇదెక్కడో మారుమూల ప్రాంతం అనుకుంటే పొరబడినట్లే బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు గాలివీడు పట్టణానికి కూతవేటు దూరంలో రాయచోటి-కదిరి ప్రధాన రహదారిపై గ్యాస్ గోడౌన్ ప్రక్కనే నివాసం వుంటున్న వెంకటలక్ష్మమ్మ, గురునాథ దంపతులు కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సం.2001 లో ఎంతో శ్రమించి ఒక పక్కా గృహాన్ని నిర్మించుకున్నారు. అయితే సరిపడా ఆర్థిక వనరులు లేకపోవడంతో గోడలు, పైకప్పు పూర్తి చేసుకుని అందులో నివాసముంటున్నారు. ఇదే క్రమంలో విద్యుత్ కనెక్షన్ కోసం పలుమార్లు విద్యుత్ సిబ్బందిని సంప్రదించారు.ఫలితం -2లో

నడకతో పలు అనారోగ్యాలకు చెక్

మెగావిన్ వాస్కులర్ కేర్ వారి వేరికోజ్ వేయిన్స్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కమిషనర్ మనోజ్ రెడ్డి

తెలుగు భాషోద్ధారకుడు

సిపి బ్రౌన్

: తులసిరెడ్డి

వార్తలు-8లో

ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

రాష్ట్ర కార్యదర్శి ఎల్.శాంతి

వార్త-4లో

అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-గాలివీడు: అయ్యప్ప మాలదారులకు ఆదివారం భిక్ష ఏర్పాటు చేసినట్లు సేవాభావం సంస్థ అధ్యక్షులు పి.ఆర్యశంకర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా కార్తీక మాసంలో స్థానిక పెద్దచేరువు కట్టపై ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చెయ్యడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇదే క్రమంలో నవంబర్ 8 వ తేదీ నుండి డిసెంబర్ 1 వ తేదీ కార్తీక మాసం పూర్తయ్యే వరకూ రోజూ మధ్యాహ్నం భిక్షగా 23 రోజుల పాటు అన్న ప్రసాధాల వితరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. చుట్టు పక్కల ఉన్న అయ్యప్ప స్వామి మాలదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

దోమకాటుకు ఆరోగ్యానికి చేటు

విశాలాంధ్ర-పులివెందుల: దోమకాటు ఆరోగ్యానికి చేటని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహము -1 నగరిగుట్ట లోని విద్యార్థులకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోదకాలు మెదడువాపు వ్యాధి వంటి వ్యాధుల గురించి అవగాహన ఆదివారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆయన మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి14 రోజుల లో రావచ్చును అని ఇది ఆడ ఈడీస్ దోమ ద్వారా కాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు. మెదడువాపు ఇది కూడ ఒక వైరస్ వలన కలిగే వ్యాధి వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిన క్యూలెక్స్ దోమ కాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుం ది 2 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు ఈ వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువ. దోమ కాటుకు గురైన నాలుగు నుండి ఆరు రోజులకు లక్షణాలు కనిపిస్తాయి. బోధ వ్యాధి ఈ వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయి నప్పటికీ,తీవ్రమైన శారీరిక తద్వారా మానసిక ఇబ్బందులను కలుగజేస్తుందన్నారు. ఈడీస్ దోమ కుట్టిన 3 నుండి 12 రోజుల లోపల చికెన్ గున్యా జ్వరం వస్తుందన్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొన్నారు.

'చీకటి'లో జీవనం!

(మొదటి పేజీ తరువాయి) లేకపోవడంతో అప్పటి లైన్ మెన్ కు కొంత నగదు కూడా చెల్లించుకున్నట్లు తెలిపారు.రెండు దశాబ్దాల కాలం గడిచి పోయిన్న ప్పటికీ విద్యుత్ కనెక్షన్ మాత్రం ఇవ్వలేదు.తన నివాసం నుండి కేవలం మూడు వందల మీటర్ల దూరంలో సబ్‌స్టేషన్ మరియు విద్యుత్ కార్యాలయం ఉన్నప్పటికీ మాకు విద్యుత్ కనెక్షన్ మాత్రం అందని ద్రాక్షలా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు వారి నివాసం చుట్టుప్రక్కల అందరికీ విద్యుత్ కనెక్షన్ లు ఉండటం కొసమెరుపు.విద్యుత్ సమస్యతో ఓవైపు ఇంటర్ చదువుతున్న కుమార్తె,పదవతరగతి,ఆరవ తరగతి చదువుతున్న కుమారుల చదువులకు ఆటంకం కాగా,మరోవైపు రాత్రిళ్ళు వంట తయారీ కోసం టార్చ్ లేదా దీపాలపై ఆధార పడాల్సి వస్తోందని వాపోతు న్నారు. తమ జీవనాధారమైన పశువుల లాలనా పాలనా చీకట్లో కష్టతరంగా మారిందని బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వెంటనే జిల్లాస్థాయి అధికారులు స్పందించి తమ కుటుంబానికి విద్యుత్ కనెక్షన్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యారంగ సమస్యలను ప్రభుత్వ పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పులివెందుల: విద్యారంగ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచనలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, మాజీ నాయకుడు వెంకటరాములు అన్నారు. పులివెందుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య. ఏఐఎస్ఎఫ్ పులివెందుల ఏరియా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని వాటిని ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పాఠశాల విద్య నుండి యూనివర్సిటీ కేంద్రం వరకు అనేక రకాల సమస్యలు తో విద్యార్థులు ఉన్నారని, ప్రధానంగా జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, ప్రైవేట్ కళాశాలలో పీజీ చదువుతున్న విద్యార్థులందరికీ రియంబర్స్మెంట్ అందించాలని కొరకు యూనివర్సిటీ నిధులు కేటాయించాలని అవినీతి అక్రమాల పైన చర్యలు తీసుకోవాలని, పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గృహాలకు నిధులు కేటాయించి పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు అందించాలని డిమాండ్ చేశారు

నూతన కమిటీ ఎన్నిక: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మహా సభ నంతరం నూత న కౌన్సిల్ ఎన్ను కున్నారు. కార్యదర్శిగా వెంకట రెడ్డిని అధ్యక్షునిగా

జస్వంత్, సహాయ కార్యదర్శిగా నరేంద్ర, కాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీహరి, నవీన్, మహేష్, కోశాధికారిగా కార్తీక్, లను ఎన్ను కోవడం జరిగిందన్నారు ఎన్నుకున్న వారికి నాయకు లు అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర, అరుణ్ తేజ, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

యువత ప్రతిభ చాటాలి

(మొదటి పేజీ తరువాయి) పాల్గొని జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్నా రు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈ యువ ఉత్సవ్ ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఇండియా-2047 అనే అంశం పై పెయింటింగ్, కవితవ్యం, మొబైల్ ఫోటోగ్రఫీ, డిక్లేమసిన్ విభాగాలలో వక్తృత్వ పోటీలు, కల్చరల్, ట్రెడిషనల్, ఫోక్ (గ్రూప్), సైన్స్ మేళా సింగిల్ గ్రూప్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి, రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయికి పంపుతా మన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఉంటాయన్నారు. 15 సంవత్సరాలు నిండిన యువత పేర్లు నమోదు చేసుకోవాలి అనుకునేవారు 917761 6677 సెల్ నంబరును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది సుబ్బారావు, సుబ్బయ్య, అరవింద్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ కోఆర్డినేటరుగా ధ్రువ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటరుగా మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి అలియాస్ ధ్రువ నియమితులయ్యారు. ఆ మేరకు కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు జారీచేసినట్లు ధ్రువ వెల్లడించారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో కృషి చేస్తానని, నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ కేడర్ పటిష్టత మరింత పెంచేందుకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.

కులనిర్ధారణ లేకుండా వాల్మీకులకు పదవులా?

విశాలాంధ్ర-పులివెందుల: కులనిర్ధారణ లేకుం డా వాల్మీకులకు పదవులు ఎలా కేటాయిస్తారని వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారా యణస్వామి.. ప్రశ్నించారు. స్థానిక వాల్మీకి సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మతిభ్రమించ డంతోనే ఇష్టాను సారంగా కుల నిర్ధారణ లేకుండా పదవులు కేటాయించడం వాల్మీకులను అవమానించినట్లేన న్నారు. ఇలా వాల్మీకులను కించ పరచడం దారుణమ న్నారు. కూటమి ప్రభుత్వం కళ్ళు లేని కబోదిత్వంలో ఉందని అనర్హులైన కార్పొరేషన్ పదవులు ఇచ్చి దబ్బా కొట్టుకుంటుందని ఇది చూసిన ప్రజలు నవ్వుకుం టున్నారని ఆ మాత్రం వాల్మీకులు ఎవరనే తెలియ కుండానే ముఖ్యమంత్రి ఎలా అయ్యావు బాబు అని ప్రశ్నిస్తున్నట్లు నారాయణస్వామి తెలిపారు. నీకు చేతనైతే ఎవరు వాల్మీకులు.. ఎవరు ఎస్సీలు ఎవరు ఎస్టీలు చూసుకొని ప్రజలు కళ్ళు మూసుకున్నారని ఇష్టం వచ్చినట్టు పదవులు ఇస్తే ఊరుకునే ప్రశ్న లేదన్నారు ఏకి నాయుడులను వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో వాల్మీకులు 60 లక్షల మంది పైగా ఉన్నప్పటికీ కప్పట్రాల సుశీలమ్మకు అలియాస్ (బుజ్జమ్మ)చైర్మన్ పదవి ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వాల్మీకులను కూటమి ప్రభుత్వం గుర్తించకపోవడం, వారిని అవమానపరిచి కించ పరచడం వాల్మీకులను చిన్న చూపు చూడడం స్పష్టంగా కనిపిస్తోందన్నా రు. పదవులు ఇచ్చేటప్పుడు వారి బయోడేటా చూసి పద వులు కట్టబెట్టాలే గాని, గుడ్డిగా పదవులు కట్టబెట్టడం కూటమి ప్రభుత్వానికి సమంజసం కాదన్నారు. కూటమి ప్రభుత్వంలో, టిడిపిలో గాని బిజెపిలో గాని జనసేనలో గాని వాల్మీకులు లేరా, ఉంటే వారిని గుర్తించి ఆ పదవిని వారికి కట్టబెట్టాల న్నారు. ఏకి నాయుడులు మేము వాల్మీకులము కాదు అని స్పష్టంగా ఒక ఇంటర్వ్యూలో చైర్మన్ పదవి ఇచ్చిన బుజ్జమ్మ చెప్పడం జరిగిందన్నారు. వాల్మీకులు కాకుండా కూడా అలాంటి వారికి పదవి ఎలా కట్టబెట్టారని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఇచ్చిన 59 మంది కార్పొరేషన్ల చైర్మన్ పదవులను వాళ్ళ కుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మీ కూటమి రాజకీయ నాయకులు గానీ ప్రభుత్వంలో ఉండే అధికారులు గానీ ఎవరైనా ఉంటే మా వాల్మీకులు జోలికి వచ్చే తాటతీస్తామని మాజీ వాల్మీకి సంఘ డైరెక్టర్ అంబాపల్లి నారాయణస్వామి హెచ్చరించారు. వాల్మీకులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని అవసరమైతే ఆమరణదీక్షకు కూడా వెనుకాడమని ఆయన స్పష్టంచేశారు.

మండలంలో పశుగణన

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలం మట్లి గ్రామం లో నవంబర్ 1 నుండి 28 02 2025 వరకు అఖిలభారత 21 వ పశు గనన కార్యక్రమం చేపట్టాలి గ్రామం లో ఎన్ని గొర్రెలు, ఎన్ని మేకలు ఉన్నా యి, ఎన్ని ఎనుములు, ఎన్ని కోళ్లు ఉన్నా యి అని పశు గనన చేపట్టాలి. అందులో భాగంగా మట్లి గ్రామంలో పశు వైద్యాధికారి జయప్రకాష్ వివిఎలోఓ మట్లి గ్రామంలో ప్రతి ఇంటికి పోయి పశుగణన చేశారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో ఆదివారం శవానికి వేంపల్లి మానవతా స్వచ్ఛంద సంస్థ వారు అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్పై రంగారావు మానవతా స్వచ్ఛంద సంస్థకు తమ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా హామీనిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రవణ్ కుమార్, ఈసీ ఎమర్జెన్సీ శశాంద్ర కుమార్ రెడ్డి,పోతిరెడ్డి గోపి, రామ్ మనోహర్ రెడ్డి, యోగేశ్వర బాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-తొండూరు: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 1985-86లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిర పడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 38 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమిరెడ్డి వెంకట రామిరెడ్డి శ్రీరాం రెడ్డి టిసి గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి జి క్రిష్ణా రెడ్డి సుబ్బారెడ్డి ఈ ప్రోగ్రాం ఆర్గనైజర్ మల్లెల రామకృష్ణ రెడ్డి పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టిప్పుసుల్తాన్ జయంతిని దేశ వేడుకగా ప్రకటించాలి

విశాలాంధ్ర-మదనపల్లె : క్రూరమైన బ్రిటిష్ సేనలకు ఎదురు నిలిచి, తన ఖడ్గంతో బ్రిటిష్ సైన్యాన్ని చీల్చి చెండాడి, మాతృ భూమికి బ్రిటీషర్ల నెత్తుటి తిలకం దిద్దిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మైసూర్ టైగర్ టిపుసుల్తాన్ అని, కర్ణాటక ప్రభుత్వం తరహాలో కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని దేశ వేడుకగా ప్రకటించాలని భారతీయ అంబేద్కర్ సేన అధినేత పీటీయం శివప్రసాద్ డిమాండ్ చేశారు. టిపు సుల్తాన్ జయంతిని పురస్కరించుకొని భారతీయ అంబేద్కర్ సేన (బాస్) శ్రేణులు స్థానిక బెంగళూరు బస్టాండ్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు టిపు సుల్తాన్ నిలువెత్తు చిత్ర పటం ఏర్పాటు చేసి, పలురకాల పుష్పాలతో అలంకరించారు. బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. టిపు చిత్రపటం ముందు నిలబడి నివాళులు అర్పించారు. బాస్ రాష్ట్ర నేత టి.ఎ. పీర్ బాషా ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షాహిద్ బేగ్, ముద్దస్సిర్, మన్సూర్, అస్లాం, ఇమ్రాన్ లతోపాటు బాస్ నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, బురుజు లక్ష్మీనారాయణ, రెడ్డిప్రసాద్, ఇర్ఫాన్, తలారి కృష్ణ, జనార్దన్, గంగాధర్, రవిశంకర్, రాయల్ సూరి, సొన్నికంటి రెడ్డెప్ప, దేగాని రమణ, క్రాంతి, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: సీఐ

విశాలాంధ్ర-మదనపల్లె : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వన్ టౌన్ సిఐ చాంద్ బాషా పేర్కొన్నారు. రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిఐ చాంద్ బాషా తమ సిబ్బందితో కలిసి రోడ్డు ప్రమాదాలకు నియంగా ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ఇందులో భాగంగా అమ్మచెరువుమిట్ట, మదనపల్లె నుండి కదిరి రోడ్డు వద్ద బారికేడ్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అతివేగం, రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వల్ల, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయన్నారు. ప్రమాదాలను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో మదనపల్లి వన్ టౌన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో బారికేడ్లను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించడంతో పాటు వాహనాలను నెమ్మదిగా నడపాలని తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించడంపై హర్షం

విశాలాంధ్ర -సంబేపల్లి : నియోజవర్గం లోనే అన్ని మండలాలతో పాటు సంబేపల్లి మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటిం చడంతో మండల తెలుగుదేశం నాయకులు రవీంద్రారెడ్డి ఆదివారం తన స్వగృహంలో హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించ లేదు అని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రైతుల సమస్యలను ఏమాత్రం పట్టించు కోలేదన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి చొరవతో మన మండలాన్ని కరువు మండల జాబితాలో కలపడం శుభ పరిణామం అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి పథకాల కార్యక్ర మాలు చేపడుతున్నట్లు తెలియ జేశారు. రైతుల కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంద న్నారు, అధికారులు సమన్వ యంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చాలన్నా రు. మండలా న్ని కరువు మండలంగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి కి రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కూటమి హామీల అమలుకు కృషి

టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి : సుగవాసి

విశాలాంధ్ర-రాజంపేట: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని విధాల కృషి చేస్తానని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. ఆదివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగవాసి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ దేశవ్యాప్తంగా వర్షపాతం పెరి గిన ప్రాంతాలలో రాజంపేటను కేంద్ర జల సంఘం గుర్తించి జాబితాలో చేర్చిందని, తద్వారా అన్నమయ్య ప్రాజెక్టును పది టీఎంసీల సామర్థ్యానికి పెంచడానికి దోహదపడిందని తెలిపారు. అన్నమయ్య డ్యాం ను అత్యధిక సామర్థ్యంతో పునర్నిర్మాణం చేసి ఎన్నికల హామీలలో ఇచ్చిన మేరకు తాగు, సాగునీరు అందిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాజంపేట జిల్లా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని, నియోజక వర్గ నాయకుల అందరి సహకారంతో రాజంపేటను అభివృద్ధి పథంలో నడిపి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటనారాయణ, ఎంపీడీవో వరప్రసాద్, ఏవో బాల స్వామి, మండల స్థాయి అధికారులు, సర్పంచు లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

స్వాగతం పలికిన ఆకేపాటి సోదరులు : మండల సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన సుగ వాసి బాలసుబ్రమణ్యం ను వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి (మురళి రెడ్డి), ఆయన సోదరుడు మాజీ మండలాధ్య క్షుడు ఆకేపాటి రంగారెడ్డి సుగవాసికి ఎదురేగి పూల మాలతో ఘన స్వాగతం పలికారు. వీరి ఇరువురు ప్రస్తుత ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చిన్నాన్న ఆకేపాటి గోపాల్ రెడ్డి కుమారులు కావడంతో ఈ వ్యవహారం రాజకీయ వర్గాలలో చర్చకు దారితీసింది.

సమావేశానికి భారీ బందోబస్తు : ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొననున్నట్లు అందిన సమా చారం మేరకు ముందుగానే ఆరు మండలాలలోని పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్య క్షులు చమర్తి జగన్మోహన్ రాజు, సుగవాసి ల మధ్య జరిగిన వివాదాన్ని దృష్టిలో ఉంచుకొని., ఇతర కార ణాల చేతనో సుగవాసి పాల్గొన్న ఈ కార్యక్రమానికి భారీ పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేయడంతో ప్రజలు ఒకింత ఆశ్చర్య చేతులయ్యారు. కానీ మండ ల సమావేశం ప్రశాంత వాతావరణంలో జరిగింది.

వెంకటరెడ్డిపల్లిలో కృతజ్ఞత సంబరాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపా నందరెడ్డి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివారం వెంకట రెడ్డిపల్లి లో తెలుగుదేశంపార్టీ నాయకులు బసిరెడ్డి హెమేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి ల అధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూ రు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి ఇక తిరుగులేదన్నారు. 2024 ఎన్నికలలో సమన్వ యంతో పని చేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ను మెజార్టీతో గెలిపించిన గొప్ప ప్రజా నాయకుడు ముక్కా రూపానందరెడ్డి ని కొనియాడారు. కూటమి అభ్యర్థిని గెలిపించి తీసుకువస్తానని ముఖ్యమంత్రి కి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. రాజకీయం లో రూపానందరెడ్డి అపరచాణిక్యుడు అని పేర్కొన్నారు.

ప్రకృతి సోయగాల నడుమ...

భానుకోట సోమేశ్వర క్షేత్రం

నేడు రెండో కార్తీక సోమవారం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి సోయ గాల నడుమ శ్రీ భానుకోట సోమేశ్వర క్షేత్రం అలవారుతోంది. ప్రతి ఏటా కార్తీక మాసంలో సోమేశ్వరుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం రావుల కొలను పంచాయతీ పరిధిలో గతమైన శ్రీ క్షేత్రాన వెలసిన ఈ ఆలయం కృతయుగంలో నిర్మితమైనట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ చరిత్ర అవలోకనం చేసుకుంటే... పూర్వము బాణాసురుడు అనే రాక్షసుడు శివుడి గురించి తపస్సు చేశారు. ప్రత్యక్షమైన శివుడు వరము కోరుకోమంటాడు. ప్రపంచంలో తనకెది ఎదురు ఉండకూడదని తాను చెప్పిందే వేదవాక్కు వరం కోరుతాడు. సాధ్యం కాదంటూ తాను రక్షణగా ఉంటానని శివుడు చెబుతాడు. కొంతకాలం తర్వాత తన బలం నిరూపించుకోవాలంటూ శివుడిని యుద్ధానికి ఆహ్వానిస్తాడు. తాను రక్షణగా ఉన్నందున యుద్ధం చేయనని శివుడు చెబుతాడు. ఇలా మరి కొంతకాలం తర్వాత బాణాసురుడుతో యుద్ధం చేయమని కృష్ణుడికి శివుడు సలహా ఇస్తాడు. అనంతరం భాణాసురుడు కృష్ణుడుల మధ్య పీకర జరుగుతుంది. ఈ యుద్ధంలో బాణాసురుడు కోరంగా ఓడిపోతాడు. ఓటమిని

జీనించుకోలేక బాణాసురుడు ఆత్మహత్యకు పాల్పడి చనిపోతాడని చరిత్ర చెబుతోంది. అప్పటినుంచి కొలిచే వారి పాలిట కొంగు బంగారంగా సోమేశ్వరుడు విరాజిల్లుతున్నాడని అర్చకులు తెలిపారు.

కొలను విశిష్టత: భానుకోట సోమేశ్వరుడి సన్నిధిలో వెలిసిన కొలనుకు విశిష్టత ఉంది. పూర్వము అన్నా చెల్లెలు ఇరువురు చెంబుతో తీర్థం తీసుకుని దేవాలయాల వద్దకు బయలుదేరుతారు. అటవీ మార్గాన వెళుతున్న వీరు మార్గమధ్యంలో విడిపోతారు. ఆ తర్వాత కొన్నాళ్లకు తిరిగి వాళ్ళిద్దరూ కలుసుకుంటారు. కానీ అన్నా చెల్లెలు అనే సంగతి వారికి తెలియదు. ఒకరికొకరు గుర్తుపట్టరు కూడా. ఆ తర్వాత ఇరువురు వివాహ వాడతారు. అనంతరము చెంబుతో తీర్థం తీసుకుని వారిరువురు బయలుదేరే ప్రయత్నం చేస్తారు. అదే సమయంలో చెంబును చూసి తన సోదరుడే అని చెల్లి గుర్తిస్తుంది. తెలియక వివాహమాడి తాము ఎంత పొరపాటు చేశామని చెల్లెలు దుఃఖిస్తుంది. ఇరువురు పసుపు రంగు దుస్తులు ధరించి క్షమాపణ కోసం దేవుళ్ళ వద్దకు బయలుదేరుతారు. వారి పసుపు రంగు దుస్తులు తెలుపుమయంగా మారిన రోజున వారి దోషం తొలగిపోతుంది. ఈ క్రమంలో వారిరువురూ భాను కోట కొలనులో స్నానమాచరించిన తర్వాత పసుపు దుస్తులు తెలుగు మయంగా మారుతాయి. దోషం తొలగి పోయిందంటూ వారిరువురూ తడి వస్త్రాలతో శివుడికి ప్రదక్షిణలు చేసి తాము అన్నా చెల్లెలు గానే ఉండిపోతామని కోరుకుంటారు.. అన్నా చెల్లెలు కానే ఉండమని శివుడు వారిని దీవిస్తాడు. ఇప్పటికీ భక్తులు కోనేటిలో స్నానమాచరించి తడి వస్త్రాలతో శివుడిని ప్రదక్షిణలు చేస్తారని, కొలనుకు అంతటి విశిష్టత ఉందని అర్చకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

18న గ్రామ సచివాలయాల వద్ద ఆందోళనలు

విశాలాంధ్ర–మదనపల్లె: భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన గ్రామ సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి, ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు , సిపిఐ తాడికొండనియోజక వర్గ కార్యదర్శి ముప్పాళ శివ శంకర్ రావులు తెలిపారు. ఆదివారం రాయపూడి గ్రామంలో ఇళ్ల స్థలాలు లేనినిరుపేదలతో కలిసి కర పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుర్రంకొండ సత్యానందం, కంభంపాటి దేవుని, దయ కొరగంటీ, మరియా, బాబు, దినేష్ ,బోదాల, హరీష్, కే కోటేశ్వరరావు, కే అజయ్ కుమార్ ,చేకూరి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి) తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడ్డాడని చరవాణి ద్వారా తెలిపారు చరవాణి ద్వారా అక్కడున్న ఉపాధ్యాయులు వార్డెన్ పి ఈ టి లు తెలిపారని తెలిపారు.దీంతో తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడ్డాడనికి అంతటివాడు కాదని తన బిడ్డ మృతికి కారణం ఉపాధ్యాయులేనని తల్లి ఆరోపించింది.

నిందితులను కఠినంగా శిక్షిస్తాం- ఆర్డీవో శ్రీనివాసులు : కే పల్లి మండలం గురుకుల పాఠశాలలో విద్యార్థి రెడ్డి మోక్షిత్ మృతి చెందిన విషయంపై అన్నమయ్య జిల్లా ఆర్డీవో శ్రీనివాసులు విచ్చేశారు. మృతిచెందిన రెడ్డి మోక్షిత్ మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రిని పరిశీలించారు.విద్యార్థి మృతికి ఉపాధ్యాయులే కారణమని బాలుడి తల్లిదండ్రులు ఆర్డీవోకు మొరపెట్టుకున్నారు.అర్ డి ఓ.. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పిఈటీ లను విచారించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై కమిటీని వేసి సమగ్రమైన విచారణ చేపట్టి వాస్తవానికి తప్పు జరిగి ఉంటే నిందితులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి -ప్రజా సంఘాలు : మృతి చెందిన విద్యార్థికి న్యాయం జరగలేదని మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి విద్యార్థి సంఘం నాయకులు ప్రజాసంఘాలు ఆస్పత్రి వద్ద ధర్నా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు

విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ చేయాలి : ఏఐఎస్ఎఫ్: .కెవిపల్లి మండలం గ్యారంపల్లి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ అన్నారు పీలేరు ప్రభుత్వ హాస్పటల్ వద్ద ఇతర విద్యార్థి సంఘాలతో కలిసి ఆయన విద్యార్థి తల్లితోపాటు వారి బంధువులతో మాట్లాడడం జరిగింది.ఆ తర్వాత విద్యార్థి మృతికి ప్రిన్సిపాల్ , పీఈటి నిర్లక్ష్యం కనిపిస్తుందని హాస్పిటల్ ఎదుట ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి మృతి చెందిన కూడా తల్లిదండ్రులకు సమాచారం తెలపడంలో ప్రిన్సిపల్ జాప్యం చేయడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు కచ్చితంగా అక్కడ ఏదో జరిగింది అని అర్థమవుతుంది అన్నారు ఈ విషయాల పైన సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆర్డీవో గారిని కోరడం జరిగింది స్పందించిన ఆర్డీవో గారు మాట్లాడుతూ కచ్చితంగా మా విచారణలో ప్రిన్సిపాల్, సిబ్బంది దోషులుగా తేలితే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

రాష్ట్ర కార్యదర్శి ఎల్.శాంతి

విశాలాంధ్ర–రాయచోటి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశాలకు వేతనాలు పెంచు తామని ఉద్యోగానికి భద్రత కల్పిస్తామని ఆశాల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని నారా చంద్ర బాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని తక్షణం నెరవేర్చాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.సుభాషిణి, ఎల్.శాంతి, అన్నమయ్య జిల్లా నిర్మాణ బాధ్యులు గుంటి వేణుగోపాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు మాదరాజు, గంగాధర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా సమితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముఖ్య నాయకుల సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో పి.రత్నమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను, ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి సర్వేల రూపంలో తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక భూమిక పోషిస్తున్న ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేలకు పెంచాలని, గత నెల 21వ తేదీన రాష్ట్ర కమిషనర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేసి వినతి పత్రం ఇచ్చినప్పటికీ వినతి పత్రంలోని డిమాండ్ల పరిష్కారానికి ఏమాత్రం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపలేదని అన్నారు. ఆశాలా సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా మరోమారు ఉధృతమైన ఉద్యమాన్ని చేపట్టాల్సింది వస్తుందని తెలిపారు. ఈనెల 11 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ఆశా కార్యకర్తల పైన శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేనియెడల ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు, జమున రాణి, వాహీదా బేగం, రాజేశ్వరి, నిర్మల, మున్నీర, కళావతి, సంధ్యారాణి పాల్గొన్నారు.

లక్ష సభ్యత్వాలు చేయాలి: సుగవాసి

విశాలాంధ్ర–నందలూరు: తెలుగుదేశం పార్టీ తరపున రాజంపేట నియోజకవర్గంలో ఒక లక్ష సభ్యత్వాలు చేసి నూతన శకానికి నాంది పలకాలని, అందులో నందలూరు మండలం ముందు ఉండాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాల సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ ఎన్టీఆర్ నగర్ డి. సుబ్బ నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సుగవాసి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, జిల్లా లీగల్ సెల్ నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ లు కడవకూటి సాయిబాబా, పల్లె సుబ్రమణ్యం, గీతాంజలి విద్యాసంస్థల అధినేత వెంకటరమణ,గంటా వాసుదేవయ్య, బొబ్బిలి రాయుడు, టిడిపి నాయకులు మోదపోతుల రాము, ఉప్పు శెట్టి రెడ్డయ్య, చక్రాల సాయినాథ్, మాభాష, తాటి సుబ్బరాయు డు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిల చెల్లింపులు ఎపుడు: ఎస్టీయు

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు నెలలు, సంవత్సరాల తరబడి చెల్లించకుండా పెండింగ్ లో ఉంచడం తీవ్ర అన్యాయమని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్రకమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఆదివారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యంలు మాట్లాడుతూ జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికల్ రీయంబర్స్ మెంట్ తదితర బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తున్నామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రతి నెలా మినహాయించి, వారి ఖాతాల యందు పొదుపు చేసుకున్న సొమ్మును కూడా నెలల తరబడి చెల్లించకుండా, ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. సిపియస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ బకాయిల విషయంలో సవతి తల్లి ప్రేమ కనపరు స్తున్నారని, వెంటనే సిపియస్ ఉద్యోగులకు రావాల్సిన డిఎ బకాయిలను చెల్లించాలన్నారు. సకాలంలో డబ్బులు అందక వివాహాలు లాంటి అత్యవసర కార్యక్రమాలను కూడా వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. సంవత్సన్నర కాలంగా పదవీవిరమణ తరువాత చెల్లించాల్సిన అర్థవేతన శెలవుల నగదును చెల్లించకపోవడం అన్యాయమన్నారు. హెల్త్ కార్డులు పనిచేయక, వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేసి,చెల్లించిన మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లులను రకరకాల కారణాలతో మంజూరు చేయకుండా పెండింగులో పెట్టడం సరికాదన్నారు. పన్నెం డవ పీఆర్సీలో జరుగుతున్న జాప్యం కారణంగా వెంటనే 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ప్రభుత్వం చేసే విద్యాసంస్కరణలు విద్యావ్యవస్థకు మేలు చేసేవిగా ఉండాలే తప్ప విద్యను దూరం చేసి, పిల్లల భవి ష్యత్తును దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. యాప్ ల గోల పెరిగిందే తప్ప ఏమాత్రం తగ్గలేదన్నారు. శిక్షణల పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయకుండా డివిజన్ స్థాయిలోనే నాన్ రెసిడెన్షియల్ శిక్షణలను నిర్వహించాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేయాలే తప్ప జిపిఎస్, యుపిఎస్ లాంటి ఏ ప్రత్యామ్నాయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కెజిబివి ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఎంటిఎస్ వర్తింపజేయాలన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే ఉద్యమ కార్యాచరణకు పిలుపునిస్తామన్నారు. ఈ రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు ఎల్.పుల్లారెడ్డి, ఆర్.గురయ్య, జి.శ్రీనివాసులు, మండల శాఖల ప్రధాన బాధ్యులు జయరామిరెడ్డి, సిద్దారెడ్డి, సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, ఎమ్.నారాయణ రెడ్డి, కస్తూరి శ్రీనివాసులు, మూల రామక్రిష్ణారెడ్డి, బి.రఘురామిరెడ్డి, శివప్రసాదరెడ్డి, పీర్ భాష, జయసింహారెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కొండా రెడ్డి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర–చెన్నూరు : మండలంలోని శివాల పల్లి గ్రామానికి చెందిన సీనియర్ (సాయంకాలం) పాత్రికేయుడు చిన్న కొండారెడ్డి తండ్రి శనివారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి శివాలపల్లి గ్రామానికి వెళ్లి చిన్న కొండారెడ్డి తండ్రికి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న) శివాల పల్లి ఉపసర్పంచ్ రామ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర – చెన్నూరు : సి.ఎస్.ఎస్.ఆర్. అండ్. ఎస్. ఆర్. ఎం. డిగ్రీ అండ్ పీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి రగ్బీ అండర్–14 బాలురు బాలికల కు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన రగ్బీ అండర్– 14 విజేతలుగా బాలుర విభాగంలో నెల్లూరు జిల్లా కు చెందిన విద్యార్థులు విజయం సాధించారన్నారు. బాలికల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థినిలు విజేతలుగా బహుమతులు అందుకున్నా రని. పి .ఈ. టి శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఎర్రగుంట్ల మండలం సూర్య ట్రాన్స్పోర్ట్ సమస్త అధినేత సానేపల్లె ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా విధేయతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ పోటీలలో బాలికలలో ప్రథమ స్థానము కర్నూలు జిల్లా. ద్వితీయ స్థానము కడప జిల్లా. బాలురలో ప్రథమ స్థానము నెల్లూరు జిల్లా రెండవ స్థానము కర్నూలు జిల్లా విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల పరిధిలోని పాలిమేరుపల్లె పంచాయతీ మడితాటివాండ్లపల్లె సమీపంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు సుండుపల్లె ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులుతో పాటు సిబ్బంది పేకాట స్థావరంపై దాడి చేసి 9 మంది పేకాట రాయలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 14,350 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు రాఘవ రాజు, బీడీ నాయక్, ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్స్‌గా మాధురి స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర -సుండుపల్లె: సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్స్ పోటీలకు 9,10 తేదీలలో తిరుపతి ఎస్ ఎస్ స్పోర్ట్స్ ఆర్ట్స్ అకాడమిక్ కళాశాలలో నిర్వహించారు. కరాటే ఛాంపియన్ పోటీలకు మండలంలోని మాధురి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు పాఠశాల విద్యార్థులు మొదటి ,రెండవ, మూడవ బహుమతులు గెలుపొందినట్టు మాధురి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ రేపన సుధాకర్ తెలిపారు. ఈ పథకాలు సాధించడంలో కరాటే మాస్ట ర్ సింహాచలంను స్కూలు సిబ్బంది సహకరించడం జరిగింది. పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రేపన సుధాకర్ విద్యార్థులను అభినందించారు.

ప్రజలపై విద్యుత్ భారం మోపడం సరికాదు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డు నందు వి ఎస్ ఎం డైరీ నందు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది.విద్యుత్ సర్దుబాటు చార్జీల రూపంలో ఏకకాలంలో 18 వేల కోట్లకు పైబడి పెంచాలనుకోవడం చాలా దుర్మార్గ కరమైన విషయమని, అతివృష్టి, అనావృష్టి, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం లాంటి సమస్యలతో ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు, వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకుండా, గోరుచుట్టుపై రోకలి పోతుల 80% గా ఉన్న రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ చార్జీల పెంపు తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంపదను సృష్టించి, అప్పులు చేయకుండా వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి స్మార్ట్ విద్యుత్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో సమీప భవిష్యత్తులో జరుగు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వంలోని పార్టీలను రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు చిత్తుగా ఓడిస్తారని హెచ్చరించారు.

వీఆర్ఎకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-అట్లూరు : జ్వరము తీవ్రమైన కడుపు నొప్పి, కామెర్లు తో బాధపడు తూ అలాగే గాలి బ్లాడర్ ఆపరేషన్ రెండు రోజుల్లో జరగవచ్చు నన్న విషయం తెలుసు కొన్న వైసిపి అట్లూరు మండలకన్వీనర్ ప్రభాకర్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులతో పాటు వైసీపీ కార్యకర్తల సహకారంతో కలిపి40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వీఆర్ఏ నాగేశంకు వారి సతీమణి చేతికి ఆదివారం తిరుపతి పట్టణం రష్ ప్రైవేట్ వైద్య శాలకు వెళ్లి పరామర్శించి నగదును అందజేశారు. పరామర్శిం చిన వారిలో ప్రభాకర్ రెడ్డి వెంట ముని రెడ్డి, మునయ్య, పాత్రికేయ మిత్రుడు తుమ్మలూరు మునయ్య ఉన్నారు.

ఒక్కటైన ప్రేమ జంట

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : కడప జిల్లా పోరుమామి ళ్ల పట్టణానికి చెందిన చంద్రిక, బల్లారికి చెందిన నాగరాజులు ఫేస్ బుక్ చాటింగ్‌లో పరిచయమై ప్రేమలో పడ్డారు. వివాహ విషయంలో వచ్చిన అడ్డంకులకు నేనున్నాను అంటూ ఓ అన్నలా రంగసముద్రం ఎంపిటిసి కలవ కూరి రమణ అన్ని తానై పోలీసు స్టేషన్ మెట్లెక్కించి వారి తల్లి దండ్రులతో చర్చించి ఒప్పించి చివరకు పెద్దలు, బంధువులు, మీడియా సమక్షంలో ఆదివారం దగ్గర ఉండి పెళ్లి జరిపిం చారు. ప్రేమ జంట ఒక్కటి కావడంతో అందరి ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఎంపిటిసి రమణకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉర్దూ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీచేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అంజుమన్ తరఖీ ఉర్దూ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉర్దూ సెమినార్ లో చైర్మన్ సత్తార్ ఫైజి, కన్వీనర్ హిదాయతుల్లా లు ఉర్దూ భాషాభివృద్ధి కై నలభై తీర్మానాలు ప్రవేశపెట్టి వెల్లడించారు. ఆదివారం కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో సెమినార్ ముగింపు సమావేశంలో చీఫ్ ప్యాట్రన్ అమీర్ బాబు మాట్లాడుతూ ఉర్దూ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ, ఉర్దూ డీఎస్సీ లో అభ్యర్థులు లేని చోట ఆ పోస్టులను డి రిజర్వ్ చేయాలనీ, ఉర్దూ ఇంటర్ ,డిగ్రీ, డైట్ కాలేజీలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ,ఆంధ్రప్రదేశ్ అధికారిక లోగోలో ఉర్దూని చేర్చాలనీ, డిమాండ్ చేశారు కొత్త జిల్లాలలో ఉర్దూ డిఐ, ఉర్దూ ఏ ఎం ఓ పోస్టుల మంజూరు చేసి భర్తీ, చేయాలన్నారు. స్పెషల్ ఉర్దూ డిఎస్సి, రాష్ట్రంలో ఉర్దూ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు ,రాష్ట్రంలోని అన్ని శాఖల ఆఫీసులు, ఆర్టిసి బస్సుల నేమ్ బోర్డులు, గ్రామాలు, నగరాల పేర్లు ఉర్దూ లో వ్రాయించాలనీ తీర్మానించామన్నారు. తెలంగాణ రాష్ట్రం మాదిరిగా ప్రతి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మంత్రుల కార్యాలయాలలో ఉర్దూ అధికారుల నియామకం, ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రతి పాఠశాలకు సమయానికి చేరవేయాలనీ, కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సలీం బాషా, డాక్టర్ ఖాసీం అలీ ఖాన్, డాక్టర్ దావూద్ మోహ్సీన్, డాక్టర్ అహ్మద్ ఫరీస్, డాక్టర్ ఖాజి హబీబ్, యునైటెడ్ ముస్లిం ఫోరం అధ్యక్షులు అష్రఫ్ అలీ ఖాన్, రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, ప్రముఖ కవి మహమూద్ షాహిద్, ఉర్దూ విభాగ అధ్యక్షురాలు షాజియా బేగం, షఫీవుల్లా ఖాన్, డాక్టర్ నిసార్ అహమద్, డాక్టర్ ఇక్బాల్ ఖుస్రు, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాషా, కడప ఇస్లామిక్ సొసైటీ డైరెక్టర్ ఇస్హాక్ బాషా, అబ్దుల్ అజీజ్, అంజుమన్ తరఖీ కౌన్సిల్ సభ్యులు నజీర్ అహ్మద్, సిరాజ్ బుఖారి, రహమతుల్లా, ఎం ఎ ఖదీర్ పర్వేజ్, మక్బూల్, యూనుస్, ముహమ్మద్ అయ్యూబ్ ,మహబూబ్ బాషా, ఇర్ఫాన్, రూట డైరీ వింగ్ చైర్మన్ హాజి అబ్దుల్ హకీమ్, అఫ్జల్ బాషా పెద్ద సంఖ్యలో ఉర్దూ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- రాజంపేట: రెడ్డి సేవా సమితి రజతోత్సవాల సందర్భం గా జిల్లా వ్యాప్తంగా జరుగు తున్న వేమన పద్య పోటీల లో ఆదివారం గం గనపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో కోడూరు,వైకోట ,పుల్లంపేట , రాజంపేట ,నందలూరు, నాగిరెడ్డి పల్లి, మంటపం పల్లి, మన్నూరు,పెనగలూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు వేమన పద్య పోటీలకు దాదాపు 300 మంది విద్యార్థిని విద్యార్థు లు పోటీలకు హాజరైనారు. ఈ సందర్భంగా రాజంపేట శాసన సభ్యులు పోటీలకు విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులకు వారి గురువులకు తల్లిదండ్రులకు భోజన ఏర్పాట్లు ఏర్పాటు చేశారు. రెడ్డి సేవాసమితి కార్యవర్గం తరపున పోటీలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి దీపికకి 5000/-, ద్వితీయ బహుమతి 3000/-తృతీయ బహుమతి 2000/-వరుసగా మూడు బహుమతులను శ్రీ విద్యానికేతన్ విద్యార్థులు గెలుచుకు న్నారని పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ నాయుడు తెలి పారు. బహుమతులు గెలుచుకున్న వారితోపాటు తొమ్మిది మందిని 24వ తేదీన జరిగే ఫైనల్ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో లెక్కల కొండారెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ఇమామ్ గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సీనియర్ జర్నలిస్ట్ ఇమామ్ గుండె పోటుతో మృతి చెందాడు కడప నగరంలో వివిధ దినపత్రికల్లో పని చేసిన ఇమామ్ శనివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. 20 సంవత్స రాల పాటు ఆంధ్రభూమి దినపత్రికలో కల్చల ర్ రిపోర్టర్ గా కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ సేవలు అందించారు. కరోనా మహ మ్మారి కారణంగా ఆంధ్రభూమి మూతబడ డంతో చిన్నపాటి దినపత్రిక లలో పనిచేస్తూ వచ్చారు. మృతి చెందడంతో పాత్రికేయులం దరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఇమామ్ భౌతిక గాయాన్ని ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో రవీందర్ నగర్ లోని కబ్రిస్తాన్ దహన సంస్కారాలు నిర్వహించారు.

కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తున్న టిడిపి ఇంచార్జ్

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి పట్టు కొమ్మలైనటువంటి కార్యకర్తల మనోభావాలను రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గా చెప్పుకుంటున్న సుగవాసి బాలసుబ్రమణ్యం కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఏకగ్రీవ నిర్ణయాలను తీసుకోవడం జరుగుతోందని రాజంపేట మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు అన్నారు. ఆదివారం టిడిపి మండల కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నేతల మండల సర్వసభ్య సమావేశానికి సుగవాసి బాల సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్యకర్తలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సమావేశానికి వెళ్లడం జరిగింది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం హవా నడుస్తుంటే రాజంపేటలో మాత్రం పరిస్థితులు ఇందుకు భిన్నం గా ఉన్నాయన్నారు. ఐదేళ్ల పాటు తెలుగుదేశం పార్టీకి పనిచేసిన కార్యకర్తలకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పార్లమెంట్ అధికార ప్రతినిధి అజయ్ కుమార్ నాయు డు మాట్లాడుతూ రాజంపేటలో జరుగుతున్న పరిస్థితు లపై కార్యకర్తలు అయోమయంలో ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి వైఎస్ఆర్సిపి నాయకులు సన్మానం చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి నేపథ్యంలో పార్టీ అధిష్టానం రాజంపేట పై ప్రత్యేక శ్రద్ధ చూపి దిశా నిర్దేశం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీరితో పాటు మరికొంతమంది టిడిపి నాయకులు రాజంపేటలో జరుగుతున్న పరి ణామాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు డిఆర్ఎల్ మనీ, ప్రధాన కార్యదర్శి అబుబాకర్, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపూడి శివ నారాయణ చౌదరి, ఎస్ కే కరీం, కేశవ, ముని, రెడ్డయ్య నాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకల్లో ముక్కా కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గం ఓబులవారిపల్లి మండలంలోని ముక్కావారిపల్లి గ్రామపంచాయితీ గ్రామ వాస్తవ్యులు అరవ వెంకటయ్య (వీఆర్ఓ) ప్రమీల దంపతుల కుమార్తె,కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చెల్లెలు శ్రీలత వెడ్స్ డాక్టర్ వెంకటరమణ నిశ్చితార్థం రాజ్ కన్వెన్షన్ లో జరిగిన నిశ్చితార్థానికి అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్, నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, తనయులు విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి,శిరిష రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, బంధువులు, శ్రేయోభిలాషులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు, పొన్నాటి వాసుదేవరెడ్డి,ప్రతాప్, పాత్రికేయులు, తదితరులు విచ్చేసి వధూవరులు పై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిశ్చితార్థానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆహ్వానం పలికారు. నిశ్చితార్థ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

భక్తులుతో కిటకిటలాడిన గంగమ్మ ఆలయం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : గంగమ్మ దేవత వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ ఆదివారం గంగమ్మ దేవత కి వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి, తలనీలాలు అర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయం కి భక్తులు తరలి రావడంతో క్యూలైన్ లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్న పాటి జాతరను తలపించింది. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టూ ప్రక్క ప్రాంతాల వారు కాకుండా , యితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.ఆలయ పూజారులు చెల్లు వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రాంకు ఎంపికైన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో బి.టెక్ చదువుతున్న నలుగురు విద్యార్థులు స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం వారి యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రామ్‌కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. బి.టెక్ రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) చదువుతున్న సాయి చరణ్ రెడ్డి పోరెడ్డి, బి.టెక్ రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న దేవి శ్రీ సంహిత కట్టముడి, జ్యోతి వెంకట్ రెడ్డి వెల్లపాలెం, మరియు సిరిరెడ్డి నందిరెడ్డిలు ఎంపిక అయినట్లు ఆయన అన్నారు. యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రామ్‌ను స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయ హస్సో ప్లాట్‌నర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ నిర్వహిస్తుందని, డిజైన్, సృజనాత్మకత, ఆవిష్కరణ, వ్యవస్థాపకతతో క్యాంపస్ ఎంగేజ్‌మెంట్‌ను పెంచడానికి విద్యార్థి నాయకులను ప్రోత్సహించే అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం వారు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రాంకు 13 దేశాల్లోని 44 ఉన్నత విద్యా సంస్థల నుండి 164 మంది విద్యార్థులు యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోలుగా పేరుపొందారని అందులో మిట్స్ నుంచి నలుగురు విద్యార్థులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ విద్యార్థులు 2025 ఏప్రిల్‌లో వారం రోజుల పాటూ యూరప్- నెదర్లాండ్‌లోఉండే యూనివర్సిటీఆఫ్ ట్వెంటేలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కళాశాల నుంచి 60 మంది ఈ యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోస్‌గా ఉన్నారని ఆయన అన్నారు. ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఇంటర్నేషనల్ సెల్ సీనియర్ మేనేజర్ యూ విజయ లక్ష్మి అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే ఖబడ్దార్

టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ హెచ్చరిక

విశాలాంధ్ర-మదనపల్లె : సోషల్ మీడి యాలో అసభ్య పోస్టులు పెడితే మూల్యం చెల్లించుకోక తప్పదని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ స్పష్టం చేశారు. ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైసిపికి సంబంధించిన కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోతున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమార్తెలను ఉద్దేశించి అసభ్యకర పోస్టులు పెట్టడంతో,ఆయన తీవ్రంగా స్పందించి హోం మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందేనన్నారు. సోషల్ మీడియా వేదికగా ఇలాంటి పోస్టులు పెడుతున్న అలాంటి వారి తాటతీయాలని పరోక్షంగా హెచ్చరించారన్నారు. గత వైసిపి పాలనలో ఆ పార్టీకి చెందిన వారు సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు,వారికి సంబంధించిన మహిళల పట్ల అసభ్యకరమైన పోస్టులు పెట్టే విష సంస్కృతికి బీజం వేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోని టిడిపి,బిజెపి, జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో మెలుగుతున్నారని ప్రశంసిం చారు.. మున్ముందు సోషల్ మీడియా మంచి అంశాలు చర్చించేందుకు చక్కటి వేదిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు మల్లికార్జున,పులి రవి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేశాలు దానం చేసిన 6వ తరగతి చిన్నారి

క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు పంపిణీ చేస్తున్న హెల్పింగ్ మైండ్స్ బృందం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్, సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతో పాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్య క్రమంలో భాగంగా మదనపల్లికి చెందిన గోపాల్ కృష్ణ, అరుణ దంపతుల కుమార్తె అనన్య హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ తమ సంస్థ సేవలను విస్తృతం చేస్తూ క్యాన్సర్ బాధితులకు ఉచితంగా విగ్గులు తమ సంస్థ ఉచితంగా పంపిణీ చేసి వివరాలు గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు. కేశాలు దానం చేసిన అనన్య మాట్లా డుతూ చదువుతో పాటు సేవా కార్యక్రమాలకు తల్లిదండ్రుల ప్రోత్సహిస్తున్నారన్నారు. కేశాలు దానం చేసిన అనన్యకు ప్రశంస పత్రంతో పాటు పూలమొక్క బహుకరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్‌సభ్యులు కిరణ్, స్టూడియో 11 ఖాజా తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పైన రోడ్డుకు మోక్షమెప్పుడు.?

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : కేంద్ర పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ వద్దకు రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పైన రోడ్డంతా దెబ్బతిని గుంతల ఏర్పడినాయి. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుమారు ఎనిమిది కోట్ల రూపాయలతో రోడ్లు అభివృద్ధి కోసం టెండర్ పిలుస్తున్నామని ప్రజా ప్రతినిధులు అధికారులు తెలిపారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఈ ప్రభుత్వంలో ఆయన బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పైన రోడ్డు మోక్షం కలిగేనా అని అదేవిధంగా పార్క్ కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం ఈ ప్రభుత్వం అయినా బ్రహ్మ సాగర్ మార్పులు గెస్ట్ హౌస్ వద్ద పార్కులను అభివృద్ధికి తెచ్చేందుకు కృషి చేయాలని పలువురు ప్రజలు యాత్రికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ మండల వాసిగా మైదుకూరు శాసనసభ్యులు తన సొంత మండలం అభివృద్ధి చేస్తానని పదేపదే ప్రెస్ మీట్‌లో చెప్పడం జరుగుతుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన బ్రహ్మసాగర్ రోడ్లు పార్కులు అభివృద్ధి తప్ప ఏ ప్రభుత్వం చేయడం లేదు. 2014లో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, పుట్టా సుధాకర్ యాదవ్ కలిసి ప్రాజెక్టులు పరిశీలన చేసిబ్రహ్మ సాగర్ బ్రహ్మ సాగర్ వద్దకు వచ్చి కొన్ని హామీలు ఇచ్చారు కానీ అమలుకు నోచుకోలేదు. వైసిపి అధికారంలోకి వచ్చిన రిజర్వా యర్ కి నీరు తప్ప అభివృద్ధి పైన దృష్టి పెట్టలేదు కానీ బ్రహ్మ సాగర్ లీకేజీ పనుల కోసం పారి వాహనాలు మెటీరియల్ తీసుకెళ్లేందుకు వాహనాలు వెళ్లడంతో రోడ్డంతా దెబ్బతిని గుంతలమిట్టగా మారింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేం ద్రస్వామి వారి ఆలయానికి వివిధ రాష్ట్రాలనుండి నిత్యం బ్రహ్మంగారి భక్తులు వచ్చి దర్శనం అనంతరం బ్రహ్మ సాగరం తిలకించేందుకు వివిధ జిల్లాల ప్రాంత ప్రజలు వస్తుంటారు. పార్కుల్లో కంపచెట్లన్నీ పిచ్చి మొక్కలు పెరగడంతో అక్కడ విషపురుగులు, అడవి పందులు సంచరిస్తూ ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 2007లో అప్పటి ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఏపీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రహ్మసాగర్ ప్రారంభోత్సవ శిలాఫలకం దర్శనమిస్తోంది.అప్పటినుండి ఎన్ని ప్రభుత్వాలు మారినా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత వాసిగా మైదుకూరు శాసనసభ్యులు దృష్టి పెట్టి బ్రహ్మ సాగర్‌ను అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

బద్వేల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రించండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు రోడ్ల జంక్షన్ పోరుమామిళ్ల రోడ్డు లో అన్ని ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. తహసిల్దార్ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ కార్యాలయం ,బద్వేలు గోపవరం పోలీస్ స్టేషన్‌లు, అగ్రికల్చర్ కార్యాలయం,రిజిస్టర్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల, మున్సిపల్ మార్కెట్, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం అన్ని పక్క పక్కనే ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం వివిధ కార్యాలయాలకు ప్రతిరోజు వస్తున్న ప్రజలు తమ వాహనాలను ఎక్కడ పార్క్ చేయాలో తెలియక ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. సాయంకాల సమయంలో పాఠశాల వదిలే సమయంలో నడిరోడ్డులో దళారులు కాయగూరలు నడిరోడ్డులో అమ్ముకోవడం కాయగూరలు తెచ్చినటువంటి ఆటోలు పాఠశాల విద్యార్థులను తీసుకుని పోయే వాహనాలు అన్ని నడిరోడ్డుపై నిలుపుతూ ఉన్నారు.ఆ దారి వెంబడి వెళ్లే పాదచారులకు, వాహనదారులకు స్థానిక ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం స్పందించి పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

మండల వ్యాప్తంగా ఉపాధి హామీ సామజిక తనిఖీలు : ఎంపీడీవో రామచంద్ర

విశాలాంధ్ర - సంబేపల్లి : మండలంలోని అన్ని గ్రామాలలో నవంబర్ 11 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు ఉపాధి హామీ పథకం సామజిక తనిఖీ గ్రామ సభలు జరుగుతాయి అని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు, వారు ఈ సందర్బంగా మీడియాతో మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సామజిక తనిఖీలు జరుగుతాయన్నారు, మహాత్మా గాంధీ ఎన్‌ఆర్‌ఈజీఏ కింద సోషల్ ఆడిట్ శక్తివంతం చేయడానికి ఒక శక్తివంతమైన సాధనం అని అట్టడుగు స్థాయిలో కార్యక్రమాల అమలును పర్యవేక్షించడానికి సంఘం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని పనుల అమలును గ్రామసభ పర్యవేక్షిస్తుందన్నారు,గ్రామ పంచాయితీ పరిధిలో చేపట్టబడిన పథకం క్రింద అన్ని ప్రాజెక్టుల యొక్క సామాజిక తనిఖీలను గ్రామసభ ద్వారా నిర్వహించ బడుతుంది అలాగే గ్రామ పంచాయతీ సామాజిక తనిఖీని నిర్వహించడం కోసం గ్రామసభకు మస్టర్ రోల్స్, బిల్లులు, వోచర్లు, కొలత పుస్తకాలు, మంజూరు ఉత్తర్వుల కాపీలు మరియు మరొక అనుసంధానించబడిన ఖాతా మరియు పేపర్లతో సహా అన్ని సంబంధిత పత్రాలను మండల ఎపివోలు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు టెక్నికల్ అసిస్టెంట్ లు అందుబాటులో ఉంచుకోగలరు అని వారు ఈ సంధర్బంగా పేర్కొన్నారు అలాగే అన్ని గ్రామాలలో జరిగే గ్రామసభలకు ప్రజలందరు పాల్గొనలన్నారు.

బీసీకుల జనగణన ధర్నాను జయప్రదం చేయండి :గౌస్ పీర్

విశాలాంధ్ర - బద్వేలు : ఈనెల12న బీసీకుల జనగణన మహా ధర్నాను జయప్రదం చేయాలని బద్వేల్ నియోజక వర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్ పిలుపు నిచ్చారు. స్థానిక బహుజన సమాజ్ పార్టీ ఆఫీస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూనెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బిసి కుల జనగణన పై మంగళవారం మహాధర్నా నిర్వహిస్తామన్నారు. బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. బీసీల ముఖ్యమైన డిమాండ్స్ కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో బీసీల కుల జనగణన నిర్వహించి బీసీల జనాభాను బట్టి పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు రిజర్వ్ చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో కుల జనగణన నిర్వహించి స్థానిక సంస్థలలో నామినేటెడ్ పోస్టులను బీసీలకు రిజర్వ్ చేయాలి. విద్య ఉద్యోగాలలో బిసిల జనాభాను బట్టి వాటాలను నిర్ణయించి బీసీలకు ప్రమోషన్‌లు కల్పించారు. బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలులోకి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంటి, వెంగయ్య బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆదర్శ గురువులుగా వైవియు అధ్యాపకులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం అధ్యాపకులు నలుగురిని ఉత్తమ గురువులుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆచార్య ఎం. అనిత(ఎకనామిక్స్), ఆచార్య విజయ భారతి (కామర్స్), ఆచార్య ఎల్ వీరాంజనేయరెడ్డి (మైక్రోబయాలజీ), అకాడమిక్ కన్సల్టెంట్ ఎస్.ఖాజాపీర్ (ఉర్దూ) ఈ జాబితాలో ఉన్నారు. ఈనెల 11వ తేదీన "జాతీయ విద్యా దినోత్సవం" సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో వీరిని ఘనంగా సత్కరించనుంది. వైవియు అధ్యాపకులకు నలుగురికి పురస్కారాలు లభించడం పట్ల విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్యకే కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ, ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు, బోధ నేతల సిబ్బంది అభినందించారు.

వైభవంగా గంగమ్మ విగ్రహప్రతిష్ట

విశాలాంధ్ర-రామసముద్రం : మండలంలోని కురిజల పంచాయతీ దొడ్డిపల్లి గ్రామంలో గంగమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పూజలు అభిషే కాలు చేసి భక్తులు తమ మొక్కలు తీర్చుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. భక్తులకు ఉచిత అన్నదానం చేశారు. సర్పంచ్ మంగమ్మ మాజీ ఎంపీటీసీ దొడ్డిపల్లి ఆనంద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

డ్రాయింగ్ పోటీలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి :డాక్టర్ వరుణ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విధ్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి గండికోట చిత్రలేఖన పోటీలు ఎంతో ఉపయోగకరమని డాక్టర్ వరుణ్ తెలిపారు. గండికోట చిత్ర లేఖన పోటీ ఉత్సవాలు పట్టణంలోని మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా వరుణ్ పాల్గొన్నారు. ఈ పోటీలకు 200మంది విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు నిత్య జీవితంలో మార్కులు యంత్రాలుగా మారిపోయారని, కడప బాలోత్సవం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో ముఖ్య ఉద్దేశం భవిష్యత్ తరానికి బావి పౌరులుగా తీర్చిదిద్దబడే విధ్యార్థులు ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఆణిముత్యాలుగా తయారు చేయాలని ధృడ సంకల్పంతో అనేక వ్యయ ప్రయాసాలకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇలాంటి అవకాశాలను ప్రొద్దుటూరు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాలోత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు గుర్రాల గోపాల్ కార్యదర్శి లక్ష్మి రాజ మాట్లాడుతూ పోయిన విద్యా సంవత్సరంలో జిల్లాలో డ్రాయింగ్ కాంపిటీషన్స్ అలాగే రెండు రోజుల పాటు ఘనంగా కడప బాలోత్సవ తరపున జిల్లా కేంద్రంలో 33ఈవెంట్లలో దాదాపు 5000మంది విధ్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం జరిపిన ఈ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో సీనియర్స్ విభాగం నందు మొదటి బహుమతి రామ హృత్విక, రెండవ బహుమతి కే.విమల, జే.సుమ లత అలాగే మరో 5మందికి కన్సోలేషన్ బహుమతులు, అలాగే జూనియర్స్ విభాగం నందు మొదటి బహుమతి ఎస్.అప్స ఫాతిమా, రెండవ బహుమతి జీ.హితేష్ రెడ్డి, తృతీయ బహుమతి ఎం.సాయి ఆరాధ్య అలాగే 5మందికి కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఉండేలా నాగమునిరెడ్డి, బాలోత్సవం కమిటి నాయకులు నిమ్మకాయల శివ రాం, జర్నలిస్టు రవి, గోపినాథ్, చిత్రకళ ఉపాధ్యాయులు ఏసీ వెంకటేశ్వర్లు, యుహోను, బాలకృష్ణా, నాగరాజు, చారి, నాగరాజు, సుందరం, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు సబ్ డివిజన్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది సమక్షంలో ఘనంగా అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అటవీ రేంజ్ అధికారి ఎం.హేమాంజలి, ప్రొద్దుటూరు డిప్యూటి రేంజ్ అధికారి లక్ష్మికుమారిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అటవీ శాఖ నందు కొంతమంది ఉద్యోగులు అడవులను, అటవీ సంపదను కాపాడుతూ విధి నిర్వహణలో ఆశువులు బాసినారని కావున అటవీ అమర వీరుల దినోత్సవమును ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదిన జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అటవీ సంపద కాపాడుట యందు విధి నిర్వహణలో ఉండగా అశువులు బాసిన రాష్ట్ర అటవీ సిబ్బందికి నివాళులు అర్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. 10. 11.1991వ సంవత్సరంలో శ్రీనివాస్ అనే ఐ.ఎఫ్.ఎస్ అధికారి కర్ణాటక రాష్ట్రములోని చామరాజనగర్ ప్రాంతం నందు విధులు నిర్వహించుచుండగా శ్రీ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ఆశువులు బాసినారని అన్నారు. శ్రీనివాస్ రాజమండ్రి ప్రాంతానికి చెందిన వారని అప్పటి నుండి అటవీ అమరవీరుల దినోత్సవమును జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి, ఖాజీపేట, ఫారెస్ట్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కో ఆర్డినేటర్‌గా ఇర్ఫాన్



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు కో ఆర్డినేటర్‌గా ఇర్ఫాన్ బాష ను నియమించినట్లు ఈ మేరకు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటన విడుదల చేశారు. ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా ఇర్ఫాన్ బాషను నియమిస్తూ ఆ మేరకు ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 35మందితో కో ఆర్డినేటర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే : రాజ్యసభ మాజీ సభ్యుడు తులసి రెడ్డి

విశాలాంధ్ర - ఖాజీపేట : భారత దేశంలో అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అయినా రాబోయే రోజుల్లో భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఖాజీపేట మండల పరిధిలో గల జీఏ కళ్యాణ మండపంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వివాహ వేడుకల్లో తులసి రెడ్డి పాల్గొని నూతన వధూవరులైన దీప్తి, విశ్వేశ్వర రెడ్డిలను ఆశీర్వదించారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకుడు, ఎంపీటీసీ ఫయాజ్ ఆసుపత్రిని సందర్శించాడు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. భవిష్యత్తులో ఏపీలోను అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు ప్రాంతీయ పార్టీలైన అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అయినా ప్రతి పక్షంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అయినా ప్రజల బాగోగులను మరిచి తమ వ్యక్తిగత అజెండాలతో పరిపాలన సాగిస్తున్నాయన్నారు. రాబోయే కాలంలో రెండు ప్రాంతీయ పార్టీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవిష్యత్తు ఉండదని తెలిపారు. అదేవిధంగా దేశంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారమే ధ్యేయంగా ప్రజల బాగోగులను పట్టించుకోకుండా చేయరాని తప్పులు ఎన్నో చేసిందని దీంతో దేశంలోని ప్రజలంతా బిజెపిని ఓడించాలని చూస్తున్నారని ఎన్నికలు ఎప్పు డు వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

తులసి రెడ్డికి ఘన స్వాగతం

రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డికి ఆదివారం ఖాజీపేట లో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. తులసి రెడ్డికి స్వాగతం పలికిన వారిలో యం. పి. టీ. సి. ఫయాజ్, హాజీ గౌస్, రమణ, ప్రతాప్ రెడ్డి. అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,వినయ్, బాలం సుబ్బరాయుడు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలిలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గీతాంజలి హైస్కూల్ ఆవరణంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఏపీజీహెచ్ఏ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ జాబ్ మేళాలో దాదాపు 50కంపెనీలకు చెందిన వారు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు లేని వారికి ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మందుకు రావడం ఎంతో హర్శనీయం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయన్న నమ్మకం లేదన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారిలో నైపుణ్యం శిక్షణ, సామర్థ్యం గుర్తించి అనంతరం వారికి ఆయా కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. కరస్పాండెంట్ నేహా రెడ్డి మాట్లాడుతూ తాను ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేశానని మొదటగా చిన్న ఉద్యోగం అయినా చేరి అందులో నైపుణ్యం, సామర్థ్యం పెంపొందించుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న తాను నేడు గీతాంజలి హైస్కూల్ కరస్పాండెంట్‌గా నిర్వహణ బాధ్యతలు చేపట్టానని, నా తల్లిదండ్రులకు చేదోడు, వాదోడుగా ఉంటున్నానని తెలిపారు. శ్రీధర్ మాట్లాడుతూ డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ. కామ్ ఏజీపీహెచ్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో సబ్జెక్ట్ నాలెడ్జ్‌తో పాటు కమర్షియల్ స్కిల్ అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వారి నైపుణ్యతను బట్టి శిక్షణను ఇచ్చి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు భారతి మాట్లాడుతూ చిన్న ఉద్యోగం అయినా చేరి వారి మేధ సంపత్తిని బట్టి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లక్ష్మిప్రసన్న, కల్వకుంట మురళీధరు రావు, సుబ్బారావు, శివరామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ మేళాకు పెద్దఎత్తున మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వంతో పలు ప్రయోజనాలు ..యువ నాయకుడు బచ్చల ప్రతాప్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో పలు ప్రయోజనాలు ఉంటాయని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బచ్చల వీరప్రతాప్ పేర్కొన్నారు. ఆదివారం నాడు గోపవరం పంచాయతీలోని ద్వారకానగర్ నందు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదుపై కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. రూ.100తో సభ్యతం తీసుకుంటే రూ.5లక్షలతో ప్రమాద భీమా వర్తిస్తుందని, దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అరకటవేముల మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు లక్ష్మణ్, శ్రీను, శ్రీనివాసుల రెడ్డి, సుధాకర్ యాదవ్, గురివిరెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అటవీ అమరవీరుల సంస్మరణ సభ

విశాలంధ్ర - బద్వేలు : అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఆదివారంఫారెస్ట్ ఆఫీసులో అటవీ అమరవీరులకు మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహరెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు కమిషనర్‌ను మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. పురపాలక సంఘంలో ప్రతి ఇంటి దగ్గర మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబోతున్నాం మొక్కలు సమకూర్చాలని ఫారెస్ట్ అధికారులను కోరడంతో వారు సానుకూలంగా స్పందించారు. ఫారెస్ట్ ఆఫీసు చుట్టుపక్కల ఆవరణంలో గల పిచ్చి మొక్కలు కంప చెట్లు తొలగించాలని ఫారెస్ట్ అధికారులకు సూచించడంతో తొలగిస్తామని తెలిపారు.కోటవీధిలో గల ఫారెస్ట్ బంగ్లా ఆవరణంలో గల కంప చెట్లు,పిచ్చిమొక్కలు కూడా తొలగిస్తామని ఫారెస్ట్ అధికారులు స్వచ్చంధంగా ముందుకొచ్చారు.ఫారెస్ట్ ఆఫీసు ఆవరణంలో డ్రైనేజీ వాటర్ నిల్వ వుందని కమీషనర్ దృష్టికి తేవడంతో కమీషనర్ స్పందించి డ్రైనేజీ నీరు ఇక్కడ నిల్వ లేకుండా చేస్తామన్నారు.

గురుకుల పాఠశాలలో మౌళిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని బాలయోగి గురుకుల పాఠశాల నందు మౌళిక వసతులు మెరుగుపరచాలని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పాఠశాలలో విధ్యార్ధినులు పాము కాటుకు గురైన విశయం విదితమే. ప్రతి నెల రెండవ ఆదివారం పిల్లలను కలవడానికి వచ్చిన సంధర్భంగా పలువురు పాఠశాలలో మరుగుదొడ్లు సక్రమంగా లేవని, గదుల్లో లైట్లు వెలగడం లేదని, ఫ్యాన్‌లు కొన్ని పనిచేయడం లేదని పరిసరాలు పరిశుభ్రంగా లేవని పలు విశయాలు లేవనెత్తారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ పిల్లలు పాము కాటుకు గురైన సంఘటన దురదృష్టకరం. ఇలాంటి ఘటనపైన పాఠశాల సిబ్బంది మొత్తం ఎంతో బాధ పడ్డాము. వెంటనే స్పందించి మెరుగైన వైద్యం అందించగలిగామని వివరించారు. జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి హాస్పిటల్‌లో పిల్లలను పరామర్శించి మెరుగైన వైద్యం అందేలా డాక్టర్‌లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందచేయాలని సూచించడంతో పాటు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలో మౌళిక వసతుల కోసం ఎమ్మెల్యే ఆదేశాలతో ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించడం జరిగిందని సుమారు రూ.65లక్షల రూపాయలతో తొందర్లోనే పనులు ప్రారంభం అవుతాయని వివరించారు.

అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మిట్టమహేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని రాగిమానుపల్లి సర్పంచ్ గజ్జల అనూష మహేశ్వర్‌రెడ్డి దంపతుల కుమార్తె గంగావర్షిక పుట్టిన రోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించా రు. అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమని, బిక్ష ఏర్పాటుకు సహకరించిన మహేశ్వర్ రెడ్డిని అవినాష్ రెడ్డి అభినందించారు. అనంతరం అయ్యప్ప భక్తులను అవినాష్‌రెడ్డి ఆప్యాయంగా పలుకరిం చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బలరామిరెడ్డి, బయపురెడ్డి, తుమ్మలపల్లె హేమంత్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు జరిగే ఆందోళనకు తరలిరావాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : అన్యాక్రాంతమవు తున్న ప్రభుత్వ భూములను పేదలకు దక్కేవరకు పోరాటం సాగిస్తామని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కానగల మునెయ్య, గిరిజన సమాఖ్య నాయకులు శంకర్‌నాయక్, బ్రహ్మం పేర్కొన్నారు. అందు కోసం నేడు సోమవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అర్హులైన పేదలకు సాగు భూమి, ఇంటి స్థలం సాధనే లక్ష్యంగా కడప, కమలాపురం నియోజవర్గాల ప్రజలు కడప ఆర్.డి.ఓ. కార్యాలయం వదకు నవంబర్ 11వ తేది సోమవారం జరిగే ఆందోళనకు వ్యక్తిగత అర్జీలను తీసుకుని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో వెంకటేష్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

బాబ్బయ్య సాహెబ్ మృతికి సంతాపం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షులు, రాయచోటి మున్సిపాల్టీ పరిధిలోని మాసాపేటకు చెందిన పాలగిరి మౌలా తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి భౌతిక కాయాన్ని సందర్శించి మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజూర్ రెహమాన్, వైఎస్సార్సీపీ నాయకులు అన్నా సలీంలు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నేటి నుంచి నీటివనరుల నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈనెల 11నుంచి 13 తేదీ వరకు "భూగర్భ నీటి వనరుల సుస్థిరత- నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎర్త్ సైన్సెస్ విభాగం విభాగాధిపతి ఆచార్య టి. శివ ప్రతాప్ , జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె. రఘుబాబు తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి శిక్షణ తరగతులు ప్రారంభిస్తారని, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ జి. కృష్ణామూర్తి స్వాగతోపన్యాసం చేస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి, భూగర్భ జల శాఖ నుంచి ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. (సి.జి.డబ్ల్యూబి) విజయాలు ఈ కార్యక్రమం ద్వారా చర్చిస్తారన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ జియాలజీ, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, స్థానిక జిల్లా భూగర్భజల శాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరాకు చెందిన ఇంజనీర్లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ట్రైనీలుగా పాల్గొని ప్రయోజనాలను పొందనున్నారని ఆచార్య శివప్రతాప్ తెలిపారు.

నడకతో పలు అనారోగ్యాలకు చెక్

మెగావిన్ వాస్కులర్ కేర్ వారి వెరికోజ్ వేయిన్స్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మానవ జీవితంలో నడక ప్రధానమైనదని, ప్రతిరోజు నడిస్తే పలు అనారోగ్యాలు దరిచేరవని కడప మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి అన్నారు. మెగావిన్ వాస్కులర్ కేర్ ఆధ్వర్యంలో ఏపీయుడబ్ల్యూజే కడప జిల్లా శాఖ సౌజన్యంతో ఆదివారం ఇక్కడి ప్రెస్‌క్లబ్ లో వెరికోస్ వెయిన్స్ ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు అయింది. ఈ శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన మనోజ్ రెడ్డి మాట్లాడుతూ.. మెగా విన్ వాస్కులర్ కేర్ ఇటువంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నడక ఆవశ్యకతను గుర్తించి కడప నగరంలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్ పార్కులలో నడకకు వీలుగా పలు మరమ్మతులు చేయించామని, రానున్న కాలంలో మరిన్ని సౌకర్యాలు అందుబాటులో తీసుకొస్తామని ఆయన తెలిపారు.పాత్రికేయులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి సామాజిక బాధ్యతను గుర్తు చేశారని, అధికారులు కూడా తమ దైనందిన విధులతో పాటు ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని మనోజ్ రెడ్డి అన్నారు. ఈ వెరికోజ్ వేయిన్ వ్యాధిగ్రస్తులకు సంబంధించి ప్రత్యేక డాక్టర్లు అవసరమని నిపుణులైన డాక్టర్లు ఈరోజు కడపలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం, ఉచితంగా మందులు అందజేయడం సలహాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పి. రామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. 2017లో తమ యూనియన్ తరపున ఇటువంటి కార్యక్రమం నిర్వహించామని మళ్లీ ఇప్పుడు మెగావిన్ వాస్కులర్ కేర్ తరఫున ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిం దన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులు రప్పించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం తమకు ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. కార్యక్రమం లో మరో అతిథిగా పాల్గొన్న వాస్కులర్ కేర్ వైద్యులు డాక్టర్ పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. తిరుపతి కేంద్రంగా ఇప్పటికే వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. వారసత్వం అధిక బరువు ఇతర కారణాల వల్ల వచ్చే ఈ వెరికోజ్ వెయిన్‌కు సర్జరీ ఒకటే మార్గమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్ రాజ్ కుమార్,ఏపీయుడబ్ల్యూజే జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాలక్రి ష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శివరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆంజనేయులు, నాగరాజు, ఉపాధ్యక్షుడు రవికుమార్, ఐజేయూ సభ్యులు రామాంజనేయరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాగౌరవ అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేంద్ర, సర్దార్, కెమెరామన్ల అధ్యక్షుడు శ్రీనివాసులు, వివిధ పత్రికల విలేకరులు, కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా పాల్గొని ఉచిత వైద్య సేవలు మందులు పొందారు.

తెలుగు భాషోద్ధారకుడు సిపి బ్రౌన్: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్ తెలుగు భాష నేర్చుకొని, తెలుగు నిఘంటు వును రచించి, వేమన పద్యాలను సేకరించి తెలుగు బ షోద్ధారకుడిగా ఖ్యాతి పొందారని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి కొనియా డారు. వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం సి పి బ్రౌన్ 226 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రౌన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున సిపి బ్రౌన్ భారత్ లో నివాసము అంటూ తెలుగు భాష నేర్చుకున్నారన్నారు. ఈ క్రమంలో కడపలో ఒక ఇల్లు తీసుకొని తెలుగు భాష నేర్చు కున్నారన్నారు. అనంతరం ఆయన తెలుగు భాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తులసి రెడ్డి వెల్లడించారు. తిరిగి ఆయన లండన్ వెళ్లిన తర్వాత అక్కడి విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్ గా పనిచేశారన్నారు. ఆయన జ్ఞాపకార్థం స్వర్గీయ జానమద్ది హనుమంత శాస్త్రి కడపలో బ్రౌన్ గ్రంథాలయము ఏర్పాటు చేశారన్నారు. బ్రౌన్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బ్రౌన్ తెలుగు భాష దేశోద్ధారకుడు అయితే ముఖ్యమంత్రి జగన్ తెలుగు భాష విధ్వంసకుడు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, అమర్ వేమా రాజా,వెమయ్య,బద్రి,రవి,బాలం సుబ్బ రాయుడు,అరుసెర్ల సుబ్బరాయుడు, వెంకటేష్, మాష్,అయిచర్ రమణ, నాగరాజు,వినయ్ పాల్గొన్నారు.

నేడే కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 11న సోమవారం ఉదయం 10.00గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-మదనపల్లె : చెన్నైలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి ప్రశాంత్ ఫర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం, సొసైటీ కాలనీలోని శ్రీదేవి ఆసుపత్రి సౌజన్యంతో రెండు రోజులపాటు నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని డాక్టర్ సంహిత మోటూరి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ శని, ఆదివారాల్లో నిర్వహించిన ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి సుమారు 200 మంది సంతానం లేని దంపతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వారందరికీ ఉచితంగా స్కానింగ్, వీర్య పరీక్షలు, కౌన్సి లింగ్, సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో కొంత మందిని చెన్నై ప్రశాంత్ ఫెర్టిలిటీ సెంటరును సంప్రదించాలని సూచించా మన్నారు. సంతానం లేని తల్లిదండ్రులకు సంతాన భాగ్యం కల్పించి వారి కలలను సాకారం చేయడమే తమ లక్ష్యమని డాక్టర్ సంహిత మోటూరి స్పష్టం చేశారు. ఈ శిబిరంలో ప్రశాంత్ ఫర్టిలిటీ సెంటర్ మేనేజర్ యశ్వంత్, డాక్టర్ సుజాత మరియు శ్రీదేవి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటి, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444